ChimataMusic.com

# ప్రియా ప్రియతమా రాగాలు..

**చిత్రం: కిల్లర్ (1992)**

**పాడినవారు: మనో, చిత్ర**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అతడు: ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

నీ లయ పంచుకుంటుంటే.. నా శృతి మించిపోతుంటే..

నాలో రేగే!!

ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

**చరణం 1:**

అతడు: జగాలులేని సీమలో యుగాలు దాటే ప్రేమలు..

ఆమె: పెదాల మూగ పాటలో పదాలు పాడే ఆశలు..

అతడు: ఎవరులేని మనసులో, ఎదురురావే నా చెలి..

ఆమె: అడుగుజారే వయసులో, అడిగి చూడు కౌగిలి..

అతడు: ఒకే వసంతం, కుహూ నినాదం, నీలో నాలో పలికే!!

ఆమె: ప్రియా ప్రియతమా రాగాలు.. అతడు: సఖి కుశలమా అందాలు??

ఆమె: నీ లయ పంచుకుంటుంటే.. అతడు: నా శృతి మించిపోతుంటే..

ఆమె: నాలో రేగే!!

ఆమె: ప్రియా ప్రియతమా రాగాలు.. అతడు: సఖి కుశలమా అందాలు??

## చరణం 2:

ఆమె: శరత్తులోన వెన్నెల తలెత్తుకుంది కన్నుల..

అతడు: షికారుచేసే కోకిలా పుకారువేసే కాకిలా..

ఆమె: ఎవరు ఎంత వగచినా, చిగురువేసే కోరిక..

అతడు: నింగి తానే విడిచినా, ఇలకు రాదూ తారక..

ఆమె: మదే ప్రపంచం, విధే విలాసం, నిన్ను నన్ను కలిపే!!

అతడు: ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

నీ లయ పంచుకుంటుంటే.. నా శృతి మించిపోతుంటే..

నాలో రేగే!!

ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??

ప్రియా ప్రియతమా రాగాలు.. సఖి కుశలమా అందాలు??